విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 06, ఫిబ్రవరి 2024 4 పేజీలు

జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి -కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం .హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ఎం.హరినారాయణన్ ,జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రెవెన్యూ అధికారి లవన్న ,అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసింహ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో చిరంజీవి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను అధికారులకు ఇచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జగనన్నకు చెబుదాంలో వచ్చే అర్జీలపై ప్రత్యేకదృష్టి పెట్టిఅర్జీలు పునరావృతం కాకుండా, అర్జీ దారుడు తృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఎందుకు పరిష్కారం కాలేదో అర్జీ దారులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ సాంబశివారెడ్డి, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిపిఓ సుస్మిత డిఎంహెచ్ఓ డా. పెంచలయ్య ,పిడి హౌసింగ్ నాగరాజు, డిఇఓ గంగాభవాని, పి.డి ఐ సి డి ఎస్ హేనా సుజన్ పిడి మెప్మా రవీంద్ర డిసిహెచ్ఎస్ డా.రమేష్ నాథ్,జెడి అగ్రికల్చర్ సత్యవాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేష్‌గా మార్చిన జగన్

నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్ విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగర నియోజకవర్గం 52వ డివిజన్లోని రైలు వీధిలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం అబ్దుల్అజీజ్ మీడియాతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్ర ప్రదేశ్ గా మార్చేశారని, ఎన్నికల దృష్ట్యా సీఎం కొత్త డ్రామాకు తెరతీశారని ఆయన వదిలింది మెగా డీఎస్సీ కాదని దగా డీఎస్సీ అని పేర్కొన్నారు.ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగులను వహించారని, టిడిపి రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్ గా మారిస్తే, జగన్ రెడ్డి గంజాయికి హబ్‌గా మార్చారని మండిపడ్డారు.రాష్ట్రంలో 50 వేల పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6 వేల పోస్టులకి నోటిఫికేషన్ ఇవ్వడం దారుణమని, నిరుద్యోగుల ఆశల పై నీళ్లుచల్లడమేనని అన్నారు. దేశవ్యాప్తంగా 11 శాతం మంది నిరుద్యోగులు ఉంటే జగన్ నిర్వాకంతో ఏపీలో 24 శాతం ఉన్నారని ఉద్యోగాలు ఉపాధి కల్పించలేని జగన్ రెడ్డి చేతగాని తనంతో రాష్ట్రవ్యాప్తంగా 1745మందియువతబలవన్మరణాలకు పాల్పడ్డారని అన్నారు.దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్రెడ్డి అరా చకపాలనకు నిదర్శనమని, అధికార పార్టీ నేతలు కనుసనల్లో గంజాయి స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు.విద్యార్థులు జీవితాలతో జగన్మోహన్ రెడ్డి ఆడుకుంటున్నారని జగన్ సభ కోసం విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయడం దారుణమని, ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మామ కాదని కంశ మామ అని అన్నారు.జనాలను తరలించేందుకు బస్సులు కావాలన్న ఉద్దేశంతో పరీక్ష వాయిదా వేయడం విద్యావ్యవస్థ లో ప్రమాద ఘంటికలుమోగించడమేనని, సభ కోసం లక్షల మంది విద్యార్థుల పరీక్షల వాయిదా వేయకూడదని ఈ ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ కు తెలియదా అని ప్రశ్నించారు.కార్యక్రమంలో ఇక్బాల్, యశ్రబ్, వెంకయ్య యాదవ్, పాషా మొహిద్దిన్, అఫ్జల్, షాహీనా, గయాజ్, రజాక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కాకాణి ఈసారి గెలిస్తే సర్వేపల్లిని అమ్మేస్తాడు.. మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మంత్రి కాకాణిఈసారిఎన్నికల్లో గెలిస్తే నడిరోడ్డులోసర్వేపల్లిని అమ్మేస్తాడని టిడిపిపొలిట్బ్యూరో సభ్యులు ,మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సోమవారంనేదురుపల్లి పంచాయితీలోని యర్రబల్లి గ్రామంలో బాబు షూరిటీ - భవిషత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న సోమిరెడ్డి. ఇంటింటికికరపత్రాలు పంచిఅక్కడ ఏర్పాటు చేసిన సభలో సోమిరెడ్డి మాట్లాడుతూజిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా అరాచకాలు పెరిగాయన్నారు సర్వేపల్లిలోఇది ఇంకాఎక్కువగా ఉందన్నారు. వైసీపీ నాయకులు ప్రకృతి సంపదలను కొల్లగొట్టి కోట్ల రూపాయలను దోచుకొని దాచుకుంటున్నారన్నారు. తనకి గత రెండు ఎన్నికల్లో మెజారిటీ తగ్గిన అభివృద్ధి చేశామన్నారు.కానీ మంత్రి కాకాణి దగ్గరకు ఇటీవల తోటపల్లి గూడూరు గ్రామస్తులు వెళితే మీ మండలంలో నాకు మెజారిటీ తగ్గిందనిమీకెందుకు చేయాలని ప్రశ్నించారన్నారు. టీడీపీ ప్రభుత్వం వర్క్ ఆర్డర్ ఇచ్చి మొదలు పెట్టిన పనులను కూడా అధికారంలోకి రాగానే 25% లోపల పనులు జరిగిన వాటిని వైసీపీ ప్రభుత్వం ఆపేసిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా వుండి మండలంలో మొదటి పంటకే 12 వేల ఎకరాల భూమిని బీడు పెట్టించిన ఘనత మంత్రికాకానికే దక్కిందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కండలేరులో 8 టీఎంసీలు నీరు ఉన్నప్పుడేౖరైతులకు నీరు ఇచ్చామన్నారు. రెండు రోజుల కిందట మరో రెండు రోజుల్లో నీరు ఇవ్వకుంటే నిరాహార దీక్ష చేస్తామన్న టిడిపి నాయకులు, తాము పోరాడితే ఆదివారం ఎడమ కాలువకు నీరు వదిలారు అన్నారు.సోమశిల ఆఫ్రాన్, సర్వేపల్లి చెరువు టెండర్ పనులు మధ్యలోనే ఆపేసిన ఆ పనులుపూర్తిచేసేదిక్కు లేదన్నారు. సోమశిల అఫ్రన్ పూర్తి కాకుంటే ఏ క్షణమైనాప్రమాదం జరగవచ్చునన్నారు. సర్వేపల్లి భూపంపిణీలోభారీ అక్రమాలుజరుగుతున్నాయని,బినామీ పేర్లతో పొలాలను వైసిపి నాయకులు దోచుకుంటున్నారన్నారు. ఒక బత్తులపల్లి వీఆర్ఏనే 14 ఎకరాలు వారి కుటుంబ సభ్యుల పేరుతో రాసుకున్నారని దీనిపై కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. టిడిపిలో అధికారంలోకి రాగానే నిజమైన రైతుల భూమును ఈ ప్రభుత్వ పెద్దలు,అధికారులు అక్రమంగా లాకున్నా వాటిని తిరిగి వారికిఇప్పిస్తామన్నారు.టిడిపి,జనసేన రాబోవు ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించబోతుందని దీనిని ఎవరు అడ్డుకోలేరని పునరుద్ఘాటించారు.అనంతరం పార్టీలో బెల్లంకొండ తిరుపతి, బత్తల అంజయ్య ఆధ్వర్యంలో చేరిన బత్తల అంజయ్య, చెన్నయ్య ,వేమాల శీనయ్య, బెల్లంకొండ తిరుపతి , ఆంజ నేయులు , హనుమంతు, దేవళ్ళ.శీనయ్య ,చల్లా వెంకటేశ్వర్లు ,వేమాల రవి, బత్తల హనుమంతు, బత్తల పెద్ద హనుమంతు, యామాల శ్రీనివాసులు, సంజీవరాయుడు, దేవళ్ళ.హరిబాబు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బీ.హనుమంతు, దేవళ్ళ హరిబాబు, బత్తల. సంజీవ్, దేవళ్ళ ,వెంకటేశ్వర్లు, బెల్లంకొండ తిరుపతయ్య తదితరులను ను పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరి మల్లికార్జున్నాయుడు ,రవీంద్రనాయుడు, కోడూరు పెంచల భాస్కరెడ్డి అక్కెం సుధాకర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం :ఇంటూరు నాగేశ్వరావు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :తెలుగుదేశం పార్టీ సూపర్ 6 పథకాలకు ప్రజామద్దతు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని కందుకూరు టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో 72 పథకాలు రద్దు చేశారు. ఈ ప్రభుత్వంలో కార్పొరేషన్ ద్వారా ఒక్కరికైనా రుణం అందించారా ? ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం. జగన్మోహన్ రెడ్డిని గద్దె దించకపోతే భావితరాలకు భవిష్యత్తు ఉండదు - ఇంటూరి నాగేశ్వరరావు జగన్ పొద్దున లేస్తే చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే. సంపూర్ణ మద్యపాన నిషేధం చేసిన తర్వాతే మళ్ళీ ఓట్లు అడుగుతానని జగన్మోహన్ రెడ్డి ఆనాడు చెప్పారు. మరి మద్యనిషేధం చేశారా ? ఏ మొహం పెట్టుకొని ఇప్పుడు ఓట్లు అడుగుతారు ? అని నిలదీశారు. రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక లెక్కలన్నీ తేలుస్తాం. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న తప్పులను, కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. ఆయన్ను ఎప్పుడెప్పుడు ఇంటికి పంపుదామా అని ప్రజలు కూడా సిద్ధంగానే ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి భారీ మెజారిటీతో అధికారం చేజిక్కించుకుంటుందన్నారు. వైసీపీ పాలనలో రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, ఇంకా అనేక వర్గాల వారు వైసీపీ పాలన మీద తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు మచ్చ మనోహర్, వార్డు నాయకులు నందనవనం రాము, శేఖర్, నందికనుమల్ల లక్ష్మణరావు, పీలా శ్రీనివాసులు, బొట్లగూడూరి శేషగిరిరావు, చల్లా మహేంద్ర, బెజవాడ సుబ్బారావు, ఎండ్లూరి బ్రహ్మయ్య, ముప్పవరపు రమేష్, పాలడుగు వెంకటరావు, చుండూరి మాల్యాద్రి, జమ్ము చైతన్య, నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, కల్లూరి వెంకటేశ్వర్లు, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, పులి నాగరాజు, ముచ్చు వేణు, షేక్ రూబీ, సయ్యద్ గౌస్ బాషా, షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు.

అన్ని దారులు అటు వైపే

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలోని ప్రతి వాహనం సోమవారం ఆ కార్యాలయం వైపే వెళ్ళింది. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా కావ్య క్రిష్ణారెడ్డిని నియమించడంతో కావలి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కావ్య క్రిష్ణారెడ్డి అభిమానులు నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం శ్రేణులు సోమవారం కావ్య క్రిష్ణారెడ్డి కార్యాలయానికి చేరుకొని ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల నుండి వాహనాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు కావ్య కార్యాలయం వద్దకు చేరుకోవడంతో, కార్యాలయం జన సముద్రాన్ని తలపించింది. కేకులు కట్ చేస్తూ, స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ దోపిడీలకు, అరాచకాలకు, అక్రమాలకు నిలయంగా కావలి నియోజకవర్గం మారిపోయిందని విమర్శించారు. దొంగే దొంగ దొంగ అన్న చందంగా కావలి లో ప్రస్తుతం ఆ పరిస్థితులు ఉన్నాయన్నారు. నన్ను గెలిపించడానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డే సహకరిస్తారని, నా గెలుపుకు సోపానం అవుతారని ఆయన అన్నారు.

సత్వరమే స్పందన సమస్యలు పరిష్కారం..వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనర్ వికాస్ మర్మత్ అర్జీదారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పందన వేదికలో ఎక్కువగా స్థలాల ఆక్రమణలు మీద కంప్లైంట్స్ వచ్చాయని తెలిపారు. సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని కమిషనర్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కమీషనర్ మాట్లడుతూ గత రెండు రోజులు క్రితం నగరంలో ఎన్నికల అవేర్ నెస్ మీద ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించామని, రెండు వారాలుగా నగరములో దోమల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని కంప్లైంట్ లు వచ్చాయి, కార్మికుల సమ్మె వల్ల ఫాగింగ్ ప్రక్రియ తగ్గిందని, పారిశుద్ధ్య నిర్వహణ పనులను కూడా మెరుగు పరుస్తామని, జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ కార్యక్రమాల నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించామని కమిషనర్ తెలిపారు. విభాగాల వారీగా రెవెన్యూ -2, ఇంజనీరింగ్ - 12, ప్లానింగ్ - 10, సచివాలయ విభాగం - 2, హౌసింగ్ విభాగం - 4, మొత్తం 30 ఫిర్యాదులను స్పందనలో అందుకున్నారు. ఇందులో భాగంగా అందుకొన్న స్పందన అర్జీలలోని సమస్యలను సంబంధిత సెక్షన్ అధికారులు కేటాయించిన గడువులోగా శాశ్వత పరిష్కారం అందించేలాగా చర్యలు తీసుకోవాలని కమీషనర్ సంభందిత అధికారులను ఆదేశించారు. స్పందన వేదికలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటిని విడుదల చేయాలి

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి పెద్ద చెరువు, టంకం వారి పాలెం ఎర్ర చెరువు, ఎల్లారగ్రహారం చెరువులతో పాటు గౌరవరం బ్రాహ్మణక్రాక మేజర్ లకు తక్షణమే కావలి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి పంటలు కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ,ఏపీ రైతు సంఘం జిల్లా బాధ్యులు తాళ్లూరి మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జలదంకి తాసిల్దార్ కార్యాలయంలో రైతుల పక్షాన మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతలు చెప్పారని, రైతన్నలు వరి పంట సాగు చేశారని చెరువులలో నీరు లేక వరి పంట ఎండిపోయే దశకు రాక ముందే సాగునీరు అందించాలని ఈ కార్యక్రమంలో రావి మాలాద్రి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జలదంకి చెరువుకు సాగునీరు ఇచ్చి ఆదుకోండి

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి పెద్ద చెరువు కు సాగునీరు ఇచ్చి ఆదుకోవాలని చెరువు ఆయకట్టు రైతులు అధికారులు, పాలకులను వేడుకుంటున్నారు. మిచౌమ్గ్ తుఫానుతో కురిసిన వర్షాలకు పెద్ద చెరువులో దాదాపు 60 శాతం మేర నీళ్లు వచ్చాయని, ఈ క్రమంలో చెరువు కింద వరి నాట్లు సాగు చేశామని రైతన్నలు పేర్కొన్నారు. ఇటీవల సోమశిల ఈ ఈ తో జలదంకిలో సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో కావలి కాలువ ద్వారా చెరువుకు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని అధికారులు చెప్పారన్నారు. ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, జలదంకి మండలం వైఎస్ఆర్సిపి నాయకుల కృషితోనే చిన్న క్రాక రిజర్వాయర్కు సోమశిల జలాలు వస్తున్నాయని అన్నారు. అయ్యే బి సమావేశంలో తీసుకున్న నిర్ణయం గీత దాటి ఏ సంవత్సరం కూడా తర్వాతే పొలాలకు నీరు వచ్చిన దాఖలాలు లేవని, అయితే మేకపాటి రాజగోపాల్ రెడ్డి కృషితోనే చిన్న క్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు సోమశిల జలాలు విడుదల అయ్యాయన్నారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింది భాగంలో ఉన్న చెరువులకు సోమశిల నీటిని విడుదల చేయాలని,జలదంకి పెద్ద చెరువుకు నీటిని విడుదల చేయాలని పెద్ద చెరువు సాగునీటి సంఘం మాజీ ఉపాధ్యక్షులు కమతం సుబ్బారావు కోరారు. జలదంకి పెద్ద చెరువుకు మూడు తుమ్ములు ఉండగా, ప్రస్తుతం లింగనపాలెం తూము కు నీరు అందక ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జలదంకి పెద్ద చెరువు లింగన్నపాలెం తూము వద్ద విశాలాంధ్ర ప్రతినిధి తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు గంగుల వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మద్యపాన నిషేధం ఎక్కడ జగన్ రెడ్డి ? - గోచిపాతల మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత కల్తీ మద్యం , నకిలీమద్యం తాగి కొన్నివందల మంది పేదప్రజలు చనిపోయి వారికుటుంబాలు బజారునపడిన వారిని ఆదుకోవడంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని మహిళలకు హామీ ఇచ్చి మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి విడతల వారీగా మద్యం రేట్లు పెంచుతూ గ్రామాలలో సైతం కల్తీ మద్యంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా బెల్టుషాపు నిర్వాహకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటున్నారని మోషే ఆవేదన వ్యక్తంచేశారు. మద్యపాన నిషేధం అమలు చేయకుండా మహిళలను ఓట్లు అడిగే దమ్ము , ధైర్యం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఉందా అని మోషే ప్రశ్నించారు. ప్రభుత్వ మద్యంషాపులలో డిజిటల్ పేమెంట్ అవకాశం లేకుండా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ ప్రతిరోజు తాడేపల్లి ప్యాలెస్ కు వందల కోట్ల రూపాయలు వెళ్లేవిధంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళిక రచించిందని మోషే ఘాటు వ్యాఖ్యలు చేశారు. మద్యపాన నిషేధం అమలు చేయకపోగా మద్యం షాపులమీద కొన్ని వందలకోట్లు అప్పులు చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల జేబులు నింపే కార్యక్రమానికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మోషే మండిపడ్డారు.

కాకర్ల వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ఉదయగిరి :నియోజకవర్గ పరిధిలోని వింజమూరు మండలం బత్తిన వారి పల్లి లో సోమవారం ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా గ్రామస్తులకు వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగింది గ్రామానికి చెందిన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు ఉచితంగా మందులు పంపిణీ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ గ్రామంలో గ్రామస్తులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కాకర్ల మాలాద్రి ఇండ్ల మాలాద్రి కాకర్ల హుస్సేన్ నాయుడు సయ్యద్ చాంద్ రాయవరపు వెంకటరత్నం కాకర్ల కొండయ్య షేక్ రసూల్ కాగల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిటీలో దోమలు స్వైర విహారం

కార్పొరేషన్ పట్టించుకున్న పాపాన పోలేదు- కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు సిటీలో దోమలు స్వైర విహారం చేస్తున్నా కార్పొరేషన్ పట్టించుకున్న పాపాన పోలేదు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు.నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో దోమలుస్వైరవిహారం చేస్తున్నాయని పగలురాత్రిని తేడాలేకుండా దోమలు కుడుతున్నాకార్పొరేషన్ అధికారులు కానీ పాలక పక్షం కానీ పట్టించుకున్న పాపాన పోలేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టేవారిమని అయన అన్నారు. దోమల నివారణకు కనీసం ఫాగింగ్ కూడా చెయ్యడం లేదని అయన అగ్రహం వ్యక్తం చేశారు.. ఓట్లేసి గెలిపించిన అనిల్ కుమార్ యాదవ్ ఓటమి భయంతో నరసరావుపేటకు పారిపోయాడని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలనికోరుతూ15 డివిజన్లోని బాలాజీ నగర్ తదితర ప్రాంతాలలోఅంచురిజానకిశ్రీనివాసులునాయుడు ఆధ్వరం లో ఆయన పర్యటించారు.ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు.కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని ప్రజలు ఆప్యాయంగా ఆదరించారు.. నమ్మి మోసపోయామని.. వచ్చే ఎన్నికల్లో నారాయణకి ఓటు వేస్తామని ప్రజలు కోటంరెడ్డికి మాటిచ్చారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పొంగూరు నారాయణని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నిన్న మొన్నటి వరకు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ.. మీసాలు తిప్పిన అనిల్ కుమార్ యాదవ్.. ఓటమి భయంతో నరసరావుపేటకు పారిపోయారని విమర్శించారు.. జనసేన టిడిపి కూటమితో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని.. నారాయణ్ని భారీ మెజార్టీతో గెలిపిస్తే వందల కోట్ల రూపాయలతో నెల్లూరు సిటీని అభివృద్ధి చేస్తారని కోటంరెడ్డి హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పొత్తూరు శైలజ, శ్రీనివాసులు, మాధవ నాయుడు, నలిశెట్టి శ్రీనివాసులు,నరేంద్ర, దశరథ రామయ్య తదితరులు హాజరయ్యారు.

నేడు డాక్టర్ బిందు మీనన్ అవగాహన -వైద్యాధికారి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలం లోని వేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బిందు మీనన్ న్యూరాలజిస్ట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవ గాహన కార్య క్రమం నిర్వ హించడం జరుగుతుందని, కావున అందరూ తప్పకుండా రావలయును వైద్యాధి కారి సూర్య ధర్మేంద్ర తెలియజేసారు.

కావలి టీడీపీ ఇంచార్జి గా కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గా దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) ని నియమించారు.. కావ్య క్రిష్ణారెడ్డి కి ఇంచార్జి పదవి రావడంతో తెలుగుదేశం శ్రేణులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. బాణసంచా పేల్చి పండగ వాతావరణం సృష్టించారు. విజయవాడ నుండి అర్ధరాత్రి సమయంలో వచ్చిన కావ్య క్రిష్ణారెడ్డి కి నేతలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. శుభాకాంక్షలు తెలియజేయడానికి పోటీ పడ్డారు.

టీ షర్ట్స్ ఆవిష్కరించిన కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని జెండా చెట్టు నుండి నెల్లూరు కసుమూరు దర్గా వరకు సైకిల్ యాత్ర చేపట్టే కావ్య క్రిష్ణారెడ్డి అభిమానులు డిజైన్ చేయించిన టీ షర్టులను కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం ముసునూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కృష్ణారెడ్డి కి ఇన్చార్జి పదవి రావాలని మొక్కుకున్న ఫిరోజ్, లక్ష్మణరావు, శ్రీనివాసులు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాగ్రత్తగా వెళ్ళి మొక్కు తీర్చుకొని రావాలని ఆ యువకులకు కృష్ణారెడ్డి సూచించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ఆత్మకూరు : మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించను న్నట్లు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పేర్కొ న్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, జెసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో అవసర మైన మౌళిక సదుపాయాలు, పారిశుధ్య పనులను కౌన్సిలర్ మహబూబ్ బాష ఇప్పటికే వివరించారని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈ దుర్గా ప్రసాద్, కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, ఆర్ఐ ఖాసీం, నాయ కులు, రహీం, రిజ్వాన్ తదితరులు ఉన్నారు.

వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్య అధికారి ఖాదర్ వలీ

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరు లోని వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టీబీ , లెప్రసి, ఎయిడ్స్, కంట్రోల్ ఆఫీసర్ ఖాదర్ వలీ సోమవారం తనిఖీ చేశారు.ఫిబ్రవరి నెల లో 60 సంవత్సరాలు దాటిన వారికి ఇవ్వబోవు అడల్ట్ బీసీజ్ వాక్సినేషన్ ప్రక్రియను (క్షయ వ్యాధి రాకుండా వాక్సినేషన్) పరిశీలించుటకు , ప్రస్తుతం కుష్ఠ వ్యాధి లక్షణాలు గురించిన స్పర్శ కార్యక్రమం జరుగుచున్న నేపథ్యంలో రివ్యూ చేయడం కోసం విజిట్ చేయడం జరిగినది తెలిపారు. మండలం లో టీబీ పేషంట్స్ ను, వారికి ఇచ్చు మందులు గురించి రిజిస్టర్లను తనిఖీ చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను అదుపులో తీసుకున్న ఎస్సై

విశాలాంధ్ర- గుడ్లూరు :అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను ఎస్ఐ అదుపులో తీసుకున్నారు.. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో గుడ్లూరు నుండి కందుకూరు పోవు రోడ్డులో గుళ్ళపాలెం అడ్డరోడ్డు వద్ద 39 ౧+% 5237 అను నెంబరు గల ట్రాక్టర్ డ్రైవర్ అయిన గోల్ల బళ్ళారి చిన్న రాఘవులు , గుళ్లపాలెం గ్రామము గుడ్లూరు మండలం, అనునతను సుమారు 5 టన్నుల ఇసుకను, దానిపైన కొంతమేర దుబ్బ ఇసుక కప్పబడి గుళ్ళ పాలెం సమీపంలోని మన్నేరు వాగు నుండి ఇసుకను లోడ్ చేసుకొని అక్రమముగా తరలిస్తూ ఉండగా గుడ్లూరు బి.

లక్ష్మణరావు ముద్దయిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

కాపునాడు జిల్లా కమిటీని ప్రకటించిన జిల్లా అధ్యక్షులు హనుమంతరావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు కాపునాడు నూతన జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షులు సంపతి హను మంతరావు ప్రకటించారు. నెల్లూరు నగరంలోని నూతన ప్రెస్ క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంపతి హనుమంతరావు మాట్లాడుతూ కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రమణ్యం ఆదేశాల మేరకు నెల్లూరుజిల్లా కాపునాడు జిల్లా కమిటీ ఎన్నిక గురించి తెలియజేశారు. కాపునాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడిశెట్టి కొండలరావు, యువకాపునాడు అధ్యక్షులుగా పసుపులేటి సందీప్, నెల్లూరు రూరల్ అధ్యక్షులుగా అలహరి విజయ్ కుమార్, నెల్లూరు సిటి అధ్యక్షులుగా ఆకుల హనుమంతరావు,నెల్లూరు సిటీ ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి మల్లికార్జున రావు, యువకాపునాడు ప్రధాన కార్యదర్శిగా అక్కిశెట్టి శ్రీధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బివి లక్ష్మి, నెల్లూరు సిటి మహిళా అధ్యక్షు రాలుగా గంగోడు సుశీలమ్మ, సిటీ మహిళా కార్యదర్శిగా బొమ్మిశెట్టి రాజమ్మ, తదితరులను ఏకగ్రీవంగా అనుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వానికిబలిజ, కాపు,తెలగలను బి.సి.లలో చేర్చాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.త్వరలో జిల్లా కాపు, బలిజ, తెలగ సమావేశం నిర్వహించదలచామని చెప్పారు.

విశ్వకర్మ యోజన పథకం అమలు చేయండి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకాన్ని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ మలోలకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ మోర్చా జిల్లా అధ్యక్షులు యాకసిరి పనిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ పథ కాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్, తిరుపతి ఇంచార్ కోసూరు సుధీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల రామకృష్ణ, ఉపాధ్యక్షులు నాటక రాణి జయచంద్ర, తిరకాల శివ, కార్యదర్శి గుంజి కృష్ణ తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

నూతన తాసిల్దార్‌గా నెహ్రూ బాబు

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నూతన తాసి ల్దారుగా కె నెహ్రూ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రజలకు అందు బాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు తాసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షేక్ ఫాజియా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్ ఫర్ ఓపీయస్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఆత్మకూరు : పాత పించను పథకాన్ని పునరుద్దరిం ఛాలని దశల వారీగా చేస్తున్న పోరాటంలో భాగంగా సోమవారం ఓట్ ఫర్ ఓపీయస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్న రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎవరైతే సీపీయస్, జీపీయస్ రద్దు చేసి ఓపీయస్ ను అమలు చేస్తారో వారికే మా ఓట్లు వేస్తామని చెప్పి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రం కొనసాగింపుగా వివిధ రాజకీయ పార్టీలకు పోస్టు కార్డు ద్వారా విన్నతులు వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి గంగాధర్, నాయకులు శివప్రసాదరావు ఆత్మకూరు అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎస్ మోహనరావు, షేక్ ఖాదర్ బాషా, మర్రిపాడు కార్యదర్శి సుధాకర్, అనంతసాగరం అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, కె పెంచలయ్య, ఏఎస్ పేట కార్యకర్తలతో పాటు ముఖ్య నాయకులు హెచ్ హరికృష్ణ, మస్తాన్,షేక్ కలేశా, కె మల్లిఖార్జున తదితరులు హాజరయ్యారు.

రామాయపట్నం పోర్టు పనులను అడ్డుకున్న మత్స్యకారులు

విశాలాంధ్ర-గుడ్లూరు:మండలంలోని మొండి వారి పాలెం గ్రామం వద్ద నిర్మిస్తున్న రామాయ పట్నం పోర్టు నిర్మాణ పనులను కర్లపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారులు సోమవారం అడ్డుకున్నారు. తమకు ఇళ్ల స్థలాల కోసం స్థలా లు కేటాయించలేదని, నష్టపరిహారం అందించ లేదని వాటిని వెంటనే కేటాయించాలని ఈ నిరసన తెలియజేస్తున్నట్టు మత్స్యకారులు తెలిపారు.

సర్వేపల్లిలో సోమిరెడ్డి ఓటమి ఖాయం..వైసీపీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఐదవ పర్యాయం చిత్తుగా ఓడిపోవడం ఖాయమని రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, ముత్తుకూరు వైసిపి నాయకులు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డిలు తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాల యంలో పార్టీ కన్వీనర్ మెట్టవిష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు కోర్టులో కాకాని గోవర్ధన్ రెడ్డికి చెందిన కేసు విషయంలో పత్రాలు దొంగతనం చేశారంటూ కోట్ల ఆదేశాలతో కేసును సిబిఐ దర్యాప్తు జరిపిందన్నారు. ఈ కేసుకు సంబంధించి సిబిఐ 28 మంది సాక్షులను విచారించి 43 పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసింది అన్నారు. అయితే అత్యంత విచారణ సంస్థ అయినా సిబిఐ పత్రాలు దొంగతనం కు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని తమ విచారణలో నిర్ధారణ అయిందని కోర్టుకు తన నివేదికలో ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలు తమపై వచ్చిన ఆరోప ణలపై విచారణ చేయించుకోకపోవడం విచారకరమన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తమ నాయకుడి పై అనేక ఆరోపణలు చేసిన కేసు కోర్టులో ఉన్నందున తాము సమ న్వయం పాటించామన్నారు. సర్వే పల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నికైన ఏ నాయకుడు చేయని విధంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కల్తీ ఎరువుల కుంభకోణం, రైస్ మిల్లర్ల వద్ద కమిషన్లు దండుకుని రైతులకు అన్యాయం చేయడం, పైనాపురం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల వద్ద ముడుపులు తీసుకోవడం ఇవన్నీ వాస్తవాలని వారు తెలిపారు. తాము చేసిన ఆరోపణలపై సోమిరెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. కాకాని గోవర్ధన్ రెడ్డి పై, మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పై చేసిన ఆరోపణలు ఏదీ వాస్తవాలు కాదన్నారు. అలాగే కంటైనర్ టెర్మినల్ ను తరలిపోతోందని అందుకు కారణం మంత్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డిల పై అబాండాలు వేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, ఎంపీపీ గండ వరపు సుగుణ, ఎంపీటీసీ సభ్యులు ఎల్లం గారి వెంకటేశ్వర్లు, షేక్ నవీన్ భాష , నాయకులు రాగాల వెంకటేశ్వర్లు, గండవరపు సూరి,రాజా తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం నూతన తాసిల్దార్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ చరణ్

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల నూతన తాసిల్దారుగా శ్రీశైలం సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా గుంటూరు జిల్లాకు చెందిన శ్రీ చరణ్‌ను లింగసముద్రం తాసిల్దార్ గా నియ మిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు ఈ క్రమంలో బాధ్యతలు స్వీకరించడమే కాకుండా తొలిరోజే ఎవరూ ఊహించని విధంగా మండల పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బందితో సమావేశం నిర్వహించి రానున్న రాజుల్లో తాను విధులు పట్ల ఎంత కఠినంగా ఉంటాను నిరూపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణ చేస్తానని ప్రజల సమస్యల పరిష్కారమే మనందరి ప్రథమ బాధ్యత కావాలని ఆదేశించారు ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ విఆర్వోలు కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

కండలేరు డ్యామ్ ముంపు బాధిత నిరుద్యోగులకు రూ.25 లక్షల నష్టం పరిహారం -మిడతల

విశాలాంధ్ర- రాపూరు : కండలేరు డ్యామ్ ముంపు బాధిత నిరుద్యోగులకు అవా ర్డుకు 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని, లేదా జీవో నెంబర్ 98 ప్రకారం తక్షణమే ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలని బిజెపి నమామీయ గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలుగు గంగా డిప్యూటీ పర్యవేక్షణ అధికారిని తెలు గు గంగ కార్యాలయంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మిడతల మాట్లాడుతు కండలేరు ముంపు అవార్డుదారులు 2000 మంది నిరు ద్యోగులు 3.వ సీనియారిటీ జాబితా సిద్ధం చేయాలని తెలుగు గంగ కార్యా లయంలో దరఖాస్తులు చేసుకొని ఉన్నారన్నారు. 115 మంది 25 సంవత్స రాలగా ఉద్యోగాల కొరకు వేచి చూస్తున్నారన్నారు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహాన ది కోల్డ్ ఫీల్డ్ ప్రాజెక్టులో అవార్డుకు రూ.16 లక్షల నష్ట పరిహారం అందించారు.నర్మదా నది ముంపు ట్రైబల్ గ్రామాలను అవార్డుకు రూ.60 లక్షలు అందించారు,కండలే రు ముంపు నిరుద్యోగులకు తక్షణ మే ఉద్యోగాలు ఇవ్వడమా లేక రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వడం ప్రభుత్వం వెంటనే తీర్చాలని డిప్యూటీ ఎస్ఈకి రమేష్ వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పి ఆదినారాయణ ఏ నాగేంద్ర సింగ్. కంచర్ల నారాయణ యాదవ్. బెల్లంకొండ రామకృష్ణ. బి.నారాయణ కాలంగి సుబ్బారావు కళ్ళు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ బూత్ కన్వీనర్లఏజెంట్లకు,ఇంటి గ్రేటెడ్ శిక్షణ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండల కేంద్రంలో మంగళవారం సైదాపురం కలువాయి, రాపూరు మండలాల క్లస్టర్ యూనిట్,బూత్ ఇం చార్జీ లకు వేంకటగిరి నియేజ కవర్గ సమన్వయ కర్త కురు గొండ్ల రామకృష్ణ అద్వా ర్యంలో ఇంటి గ్రేట్ శిక్షణా తరుగు తులు జరుగునని రాపూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి తెలియజేసారు. నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాస నసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల్లోని క్లస్టర్స్, యూనిట్, బూత్ ఇంఛార్జిలకు నిర్వహిస్తారు.ఈ శిక్షణలో బాబు షూరుటి - భవిష్యత్తు గ్యారం టీ, ఓటర్ ఫెరివికేషన్, సెల్ఫ్ రిజిస్ట్రేషన్ పోల్ మేనేజిమెంట్, కుటుంబ సాధి కార సమితి సభ్యులు టిడిపి యాప్ శిక్షణ ఇస్తారు.రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడానికి దిశానిర్దేశం చేస్తారు. సెంట్రల్ పార్టీ ఆఫీస్ నుంచి వచ్చిన ట్రైనర్స్‌తో టెక్నికల్ సమస్యలు పరిష్కరించబడుతాయన్నారు.

ఎన్‌టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్ టి ఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ను సోమవారం మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆవిష్కరించారు. నెల్లూరు కార్పొరేషన్ లోని మేయర్ ఛాంబర్ లో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పులి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

తూర్పు యర్రబల్లిలో సిసి రోడ్లు నిర్మాణం

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని తూర్పు యర్రబల్లిలో అభివృద్ధి పనులు సర్పంచ్ బండారు ఏసన్న ఆధ్వర్యంలో జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఆశీస్సులు మేరకు పంచాయతీ పరిధిలో చెరువుకొలను అభి వృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు ఎప్పటికప్పుడు గ్రామంలో వీధిలైట్లు పారిశుధ్యం లోపం లేకుండా పనిచేస్తున్నామని సహకరించిన అధికారులకు అభినం దనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ఉండేలా నాగిరెడ్డి, బండారు చంద్రశేఖర్, ఉండేలా శేఖర్ రెడ్డి, మురళి, ఎంపీటీసీ,మాజీ ఎంపీ టీసీ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పాపకన్ను భూ కబ్జా వార్తాలపై వైసీపీ నాయకులు నిరసన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల వైఎస్ఆర్ సిపి ప్రము ఖులు సుదీర్ఘ రాజకీయ కుటుంబ సభ్యు లైన పాపకన్ను మధు సూదన్ రెడ్డిపై భూ కబ్జా చేసి నట్లు వచ్చిన వార్తలపై ప్రముఖ చానల్ లో వచ్చిన వార్తల ను ఖండిస్తు రాపూరు మండలం లోని పెనుబర్తి గ్రామంలో మండల వైఎస్ఆర్ సిపి నాయకులు పాప కన్ను వారి అత్యంత సన్నిహితుడు కొప్పల లీలామోహ రెడ్డి అద్వార్యం లో పెనుబర్తి 565 హైవే రోడ్డు పై గ్రామ ప్రజలతో బైఠాయించి నిరసన తెలియజెసారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జీ దందొలు నారయణ రెడ్డి పాలొన్నారు.ఈ సందర్భంగా లీలా మోహన్ రెడ్డి మాట్లాడుతు రాపూర మండలం పంగిలి గ్రామంలో పాప కన్ను మధు సూదన్ రెడ్డి సర్వే నంబర్ 1 లో 400 ఎకరాలు భూ కబ్జా చేసినట్లు వస్తున్న వార్తలనుఖండిస్తూజాతీయ రహదారి మీద బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టామని కొప్పల లీలా మోహన్ రెడ్డి తెలియజెసారు పాప కన్ను కుటుంబ సభ్యులు ఒక రికి దానం చేసే వాళ్లే కానీ దోచుకునే వాళ్లు కాదన్నారు. 100 మందికి అన్నం పెట్టి 10 మందికి సహాయ సహకారాలు అందించే వాళ్ళు మీద నిందలు వేయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బులగా కుల ఆదిరెడ్డి,మోడిబొయిన మధు గోపి దేసి, అశోక్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాపూరు నూతన తహశీల్దార్‌గా పి.వెంకటస్వామి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండల నూతన తహశీల్దార్‌గా సోమవా రంపి. వెంకటస్వామి బాధ్య తలు స్వీకరించారు. రాష్ట్రం లో ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో గుంటూరు నుంచి బదిలీల్లో భాగంగా రాపూరు వచ్చానని తెలియజెసారు.

కడిగిన ముత్యం మంత్రి కాకాణి-మనుబోలు వైసిపి నేతలు

విశాలాంధ్ర -మనుబోలు : కడిగిన ముత్యం లాంటి వ్యక్తి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని మనుబోలు వైసిపి నాయకులు కొనియాడారు సోమవారం మనుబోలు సచివాలయం టు ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కోర్టు ఫైల్ కేసులో పలుమార్లు తెలుగుదేశం శ్రేణులు మంత్రి కాకాని పై తీవ్రమైన అసత్య ఆరోపణలు చేశారని నిన్నటి రోజున సిబిఐ విచారణ కోర్టు కేసుతో మంత్రి కాకానికు ఎలాంటి సంబంధం లేదని క్లిన్ చిట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కేవలం మా నాయకుడిపై బురద చల్లాలని నేపంతో టిడిపి నేతలు చంద్రబాబు లోకేష్ సోమిరెడ్డిలు చేసిన అసత్య ఆరోపణలకు చెంపపెట్టు అని అన్నారు. టిడిపి నాయకులు చేసే ప్రతి పొరపాటుకి ప్రజలు గుణపాఠం చెబుతున్నారని తెలిపారు. ఆరోపణలు చేసేటప్పుడు ముందు వెనక ఆలోచించి చేయాలని హితవు పలికారు తెలుగుదేశం నాయకులకు వారిపై కేసులకు సిబిఐ విచారణ కోరే దమ్ముందా అని ప్రశ్నించారు. మండల వైసిపి కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖామంత్రి కాకానిపై చంద్రబాబు లోకేష్ చేసిన ఆరోపణలకు రెండు సంవత్సరాలుగా మా నాయకుడు ఎన్నో అవమానాలు భరించి ఆయనే స్వయంగా సిపిఐ విచారణ జరుపుకొని 88 మంది సాక్షులతో క్లీన్ చిట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు .మంత్రి కాకాని పై ఎన్ని ఆరోపణలు చేసినా నియోజకవర్గంలో జిల్లాలో రాష్ట్రంలో ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. సోమిరెడ్డికి మూడోసారి కూడా సర్వేపల్లి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. నెట్ క్యాప్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి జిల్లాలో మంత్రి కాకానిపై తెలుగుదేశం నాయకులు కుట్ర చేశారని తెలిపారు. అదే నాయకులు దమ్ముంటే వారిపై ఉన్న కేసులకు సిబిఐ విచారణ కోరాలని సవాల్ విసిరారు. చంద్రబాబు లోకేష్ సోమిరెడ్డిలు రాజకీయ విలువలు తెలియని వ్యక్తులని విమర్శించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కూటమికి రాబోయే ఎన్నికల్లో ఓటమి ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, అన్నమాల ప్రభాకర్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధు రెడ్డి, కుడుముల వెంకట రమణయ్య గౌడ్, గుంజి రమేష్ ,మహేంద్ర వర్మ, నవకోటి ,చలగల దయాకర్, గిరి ,తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీధర రామాయణం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు మాగుంట లే-అవుట్‌లో గల సన్నిధి కార్యాలయంలో 68వ నెల నెలా వెన్నెల కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన నెల్లూరీయులైన విశ్రాంత బి.హెచ్.ఇ.ఎల్ ఉద్యోగి మాచవోలు శ్రీధరరావు ఇటీవల అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ సందర్భంగా రచించిన "శ్రీధర రామాయణం "గ్రంధాన్ని సన్నిధి అధినేత అల్లు భాస్కరరెడ్డి ఆవిష్కరణ చేశారు. శ్రీధరరావు తనకు మత్తకోకిల ఛందస్సు బాగా ఇష్టమైందని, అనేకమంది రామాయణం రాసినప్పటికి, తను కూడా భక్తి భావంతో రాసానని తెలిపి, తను రాసిన గ్రంధంలోని కొన్ని పద్యాలను ఉటంకించారు. ఈ సందర్భంగా అల్లు భాస్కరరెడ్డి మాట్లాడుతూ రామాయణ ప్రాశస్త్యాన్ని, సంస్కృత శ్లోకాలను వివరించి రామాయణం నేటి సమాజానికి ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. రామయణాన్ని ఒక వ్యక్తిత్వ వికాస గ్రంధంగా భావించాలని, దానిలోని విలువలను తెలుసుకోవాలన్నారు. ఈ సభలో పాల్గొన్న అంతర్జాతీయ కవి డా.పెరుగు రామకృష్ణ తెలుగులో వచ్చిన రామాయణాలలో అధిక సంఖ్యలో నెల్లూరు జిల్లా వారు రాసినవే అవడం గమనించాలని, అందులోని నీతిని పాటిస్తే సమాజం సన్మార్గంలో నడుస్తుందన్నారు. మరో అతిధి డా.టేకుమళ్ళ వెంకటప్పయ్య గ్రంధాన్ని స్వల్ప సమీక్ష చేసి, 179 పద్యాలలో సంక్షిప రామాయణాన్ని సులభ శైలిలో అందించారన్నారు. ఈ సభలో కోడూరు ప్రభాకరరెడ్డి పాల్గొని కవిని ఘనంగా సన్మానించారు.

స్విమ్స్‌కి మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును అందజేసిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభ సభ్యులు, నెల్లూరుజిలా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3కోట్ల విలువైన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి విరాళంగా అందించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ పింక్ బస్సును టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఈవో ధర్మారెడ్డి కి అందించారు.స్విమ్స్ ఆసుపత్రికి మూడు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులను అందించాలని తిరుపతి జిల్లాయంత్రాంగం టీటీడీని అభ్యర్థించింది.యంత్రాంగం అభ్యర్థన మేరకుఈ విషయాన్ని గుర్తించిన వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి ,వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డివిపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3 కోట్ల విలువైన ఒక బస్సును ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్యాన్సర్ చికిత్సకు అవసరమైన 3 కోట్ల రూపాయల విలువ గల బస్సునువిపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందించడం అభినందనీయమన్నారు. దాతల సహకారంతో పేదలకు అత్యాధునిక వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ పింక్ బస్సు మహిళల ఆరోగ్యాన్ని కాపాడటంతో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలోతిరుపతి ఎంపీగురుమూర్తి, జేఈవో సదాభార్గవి, స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్, క్యాన్సర్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి జయచంద్రారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సిపిఎస్ విధానాన్నిరద్దుచేసేవరకు పోరాటంఆగదు: బిటిఏ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ, సిపిఎస్ రద్దును కోరుతూ బహూజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగిన ధర్నాలో నెల్లూరు జిల్లా నుండి వందలాది సంఖ్యలో బిటిఏ నాయకులు పాల్గొన్నారు.ఈ ఈ సందర్భంగా వీటిని నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు.ఎన్నికల ముందు చెప్పినట్టుగా సిపిఎస్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పంపించాలని లేకపోతే వీటియే మరింత ఉధృతమైన పోరాటాలకు పిలుపునిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లానుండి బిటిఏరాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్ ,ఆర్థిక కార్యదర్శి ఆదినారాయణ,కార్యదర్శి రఘు, తిరుపతయ్య భాగ్యమ్మ ,రాజశేఖర్,ఖాజారంతుల్లా,మల్లి,రాంబాబు, హరి, శంకరయ్య వివిధ మండలాల నుండి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో రోడ్లు,సైడ్ కాలువలు చేయిస్తారో ఆపార్టీకే మా ఓట్లు

విశాలాంధ్ర - రాపూరు : మేజర్ పంచాయతీలోని రాపూరు పట్టణంలోని లక్ష్మీపురంలో రోడ్లు సైడు కాలువ లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక ప్రజలు కనీస సౌకర్యాలు లేకుండా నానా ఇబ్బందులకు పడుతున్నారు. ప్రజలు ఏ పార్టీ నాయకుడైనా లక్ష్మీపురానికి వచ్చి ఏ విధంగా ఓట్లు ఏ ధైర్యంతో వచ్చి ఓట్లు వేయమని అడుగుతారని లక్ష్మీపురం ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. లక్ష్మీపురం అనేది రాపూరులో లేదా లేకపోతే వేరే దేశంలో ఉందా అని ప్రశ్నించారు. రోడ్స్, డ్రైన్లు, కుళాయిలు ఏ విధంగా ఎలాంటి సౌకర్యాలు లేకుండా కనీస సౌకర్యం కల్పించలే కుండా రేపు ఏ విధంగా వచ్చి ఓట్లు ఆడుగుతారు ఏ నాయకుడైతే లక్ష్మీపురాన్ని పట్టించుకోని రోడ్లు, కాలువలు లేస్తారు ఆ నాయకుడు వెనుక మరియు ఆ పార్టీని గెలిపిస్తామని లక్ష్మీపురం ప్రజలందరు తెలియజేసారు.

రాజ్యసభను నడిపిన విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అరుదైన ఘనత దక్కించు కున్నారు. రాజ్యసభ ప్యానెల్ వైస్ ఛైర్మన్‌గా సభను నడిపించారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం రాజ్యసభ ప్యానెల్ వైస్ ఛైర్మన్ హెూదాలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ స్థానంలో కూర్చొని సభను సజావుగా నడిపించారు. 2018, ఏప్రిల్లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రభాకరెడ్డిగపదవీ కాలంఈ ఏడాది ఏప్రిల్ నెలతో ముగియనుంది. ఈ సందర్భంగా రాజ్యసభ్యులుగా ఆయన అందించిన విశేష సేవలకు గుర్తుగా రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ ప్యానెల్ వైస్ ఛైర్మన్‌గా ఇటీవల ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా సోమవారం ఆయన ఛైర్మన్ స్థానంలో ఆసీనులై సభను నడిపించారు. నెల్లూరుజిల్లానుంచి వెంకయ్యనాయుడు తరువాత రాజ్యసభ ఛైర్మన్గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సభ నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం - డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : "వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు వర్తింప జేయాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు నగరపాలక, సచివాల యం సిబ్బందికి సూచించారు. సోమవారం ఉదయం వేంకటేశ్వర పురం ఫ్లై ఓవర్ సమీపంలో, మధ్యాహ్నం బోడిగాని తోట అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ సమీపం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను గురువారం నిర్వహించారు. క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎమ్ స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర,బిజెపి నాయకులు సురేంద్ర రెడ్డి, రాజేస్వరమ్మ, నగర పాలక సంస్థ అదనపు డైరెక్టర్ హార్టీ కల్చర్ ప్రదీప్ కుమార్,వివిధ బ్యాంకుల ప్రతినిధులు, నగర పాలక సంస్థ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నెల్లూరు నగరం :మేయర్ స్రవంతి జయవర్ధన్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరం అభివృద్ధి పథంలో పయనిస్తోందని మేయర్ స్రవంతి జయవర్ధన్ అన్నారు. సోమవారం నగరంలోని 34వ డివిజన్లో మేయర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడ అభివృద్ధి పనులు కావాలని ప్రజల నుంచి విజ్ఞాపన వచ్చిన వెంటనే మంజూరు చేసి ప్రారంభిస్తున్నామన్నారు. దోమల నిర్మూలన, విద్యుత్ దీపాలు, పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గం నుంచి ఆదాల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నేత జయవర్ధన్, కార్పొరేటర్ ఫమీద, డివిజన్ ఇంచార్జ్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు సిటి, ఆత్మకూరు రూరల్ . కావలి రూరల్, దుత్తలూరు, వింజమూరు, సీతారామపురం, కొండాపురం, కలిగిరి, దగదర్తి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఇందుకూరుపేట, పొదలకూరు, కలువాయి, సైదాపురం, వెంకటాచలం, అనంతసాగరం, సంగం, ఎ.ఎస్.పేట, చేజర్ల,

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332